ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది:05.05.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. శాసన సభ ఎన్నికల ఫలితాలు వెలువడిన రాష్ట్రాల్లో రాజకీయ కార్యకలాపాలు ముమ్మరం అయ్యాయి. ప్రభుత్వం ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.
2. బిజేపి విజయం సాధించిన రాష్ట్రాల్లో ప్రభుత్వం ఏర్పాటుకు ఆ పార్టీ పరిశీలకులను నియమించింది.
3. పత్తి రంగంలో ఎదురవుతున్న అడ్డంకులను పరిష్కరించడం కోసం 5 వేల 6 వందల 59 కోట్ల రూపాయల వ్యయంతో 'కపాస్ క్రాంతి'కి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.
4. ఐపిఎల్ క్రికెట్ లో ఈ రోజు ఢిల్లీలో ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్ కింగ్స్ తో తలపడుతుంది. ICC పురుషుల T20 ర్యాంకింగ్స్ భారతజట్టు అగ్రస్థానంలో కొనసాగుతోంది.

## POLITICAL PARTIES ACTIVITIES

పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రకటన తర్వాత ఆయా రాష్ట్రాల్లో ప్రభుత్వ ఏర్పాటుకు రాజకీయ కార్యకలాపాలు ముమ్మరమయ్యాయి. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘనవిజయం సాధించిన నేపథ్యంలో, రాష్ట్రంలో కొత్త ప్రభుత్వ ఏర్పాటు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా ఈ నెల 9వ తేదీన కొత్త మంత్రివర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది. ఈ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా హాజరయ్యే అవకాశం ఉంది. తమిళనాడులో నటుడి నుంచి రాజకీయ నాయకుడిగా మారిన సి. జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (TVK) 108 స్థానాలను గెలుచుకుని రాష్ట్రంలో అతిపెద్ద పార్టీగా అవతరించింది. చెన్నై సమీపంలోని పనైయూర్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన శాసనసభాపక్ష సమావేశంలో నూతనంగా ఎన్నికైన టీవీకే ఎమ్మెల్యేలు విజయ్‌ను తమ నాయకుడిగా అధికారికంగా ఎన్నుకున్నారు. మరోవైపు, ప్రస్తుత ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ తన రాజీనామాను గవర్నర్‌కు సమర్పించగా, దానిని ఆయన ఆమోదించారు. ఇక కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ప్రభుత్వ ఏర్పాటుపై అనధికారికంగా చర్చలు జరుపుతోంది.

NSD

## BJP-OBSERVERS

పశ్చిమ బెంగాల్ శాసనసభాపక్ష నాయకుడి ఎన్నిక కోసం సీనియర్ పార్టీ నాయకుడు, కేంద్ర మంత్రి అమిత్ షాను సెంట్రల్ అబ్జర్వర్‌గా బిజెపి నియమించింది. ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ ఆ రాష్ట్రానికి సెంట్రల్ కో-అబ్జర్వర్‌గా నియమితులయ్యారు. అస్సాం శాసనసభాపక్ష నాయకుడి ఎన్నిక కోసం కేంద్ర మంత్రి జె.పి. నడ్డాను

సెంట్రల్ అబ్జర్వర్‌గా నియమించారు. హర్యానా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ ఆ రాష్ట్రానికి సెంట్రల్ కో-అబ్జర్వర్‌గా నియమితులయ్యారు. సెంట్రల్ అబ్జర్వర్ల కోసం బిజెపి పార్లమెంటరీ బోర్డు ఈ పేర్లను ఆమోదించింది.

NSD

**WB-MAMTA:**

ఇటీవలి ఎన్నికల ఫలితాల నేపథ్యంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన పదవికి రాజీనామా చేయడానికి నిరాకరించారు. ఓట్లను బలవంతంగా లూటీ చేశారని, మొత్తం ఓటింగ్ ప్రక్రియలో అక్రమాలు జరిగాయని తాను నమ్ముతున్నందున రాజీనామా చేసే ప్రసక్తే లేదని ఆమె ప్రకటించారు. ఈరోజు కోల్‌కతాలో విలేకరులతో మాట్లాడిన ఆమె, తమ పార్టీ ఓడిపోలేదని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ పక్షపాతంతో వ్యవహరించిందని, భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఇదొక "చీకటి అధ్యాయం" అని ఆమె ఆరోపించారు. మమతా బెనర్జీ వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా విమర్శించింది. ప్రస్తుత అసెంబ్లీ పదవీకాలం ఈ నెల 7వ తేదీతో ముగియనుందని, ఆమె రాజీనామా చేసినా చేయకపోయినా ఆ తర్వాత ఎవరూ సభలో సభ్యులుగా కొనసాగలేరని బీజేపీ పేర్కొంది. బీజేపీ నాయకుడు బిమల్ శంకర్ నంది ఆకాశవాణితో మాట్లాడుతూ... ఇటువంటి ప్రతిష్టంభన సృష్టించి మమతా బెనర్జీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని అన్నారు. ఇలాంటి అవాంఛనీయ పరిస్థితులను ఎదుర్కోవడానికి మన రాజ్యాంగంలో తగిన నిబంధనలు ఉన్నాయని చెప్పారు. వివిధ ప్రాంతాల్లో బీజేపీ తమ పార్టీ కార్యాలయాలను ఆక్రమించుకుంటోందన్న మమత ఆరోపణలను నంది ఖండిస్తూ, అవి పచ్చి అబద్ధాలని కొట్టి పారేశారు.

భారత్  జమైకా మధ్య భాగస్వామ్యంలో అభివృద్ధి సహకారం ఒక కీలక స్తంభంగా ఉందని విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు తెలిపారు. జమైకా విదేశాంగ మంత్రి కమీనా జాన్సన్ స్మిత్, ఇతర మంత్రివర్గ సభ్యులతో సమావేశమైన అనంతరం డాక్టర్ జైశంకర్ మీడియాతో మాట్లాడుతూ...

బైట్ ... జైశంకర్

తమ మధ్య జరిగిన చర్చలు సమగ్రంగా, లోతుగా సాగాయని, ద్వైపాక్షిక సంబంధాలలోని అన్ని అంశాలను చర్చించిట్లు మంత్రి పేర్కొన్నారు.

NSD

**VIETNAM-PREZ-VISIT**

వియత్నాం అధ్యక్షుడు తో లామ్ భారత్‌లో తన తొలి పర్యటన నిమిత్తం న్యూఢిల్లీ చేరుకున్నారు. ఆయనకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ ఘనస్వాగతం పలికారు. తో లామ్ పర్యటన భారత్  వియత్నాం మధ్య ఉన్న బహుముఖ  పటిష్టమైన ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొంది. ఇరు దేశాల మధ్య సంబంధాలు 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి చేరి పదేళ్లు పూర్తయిన ప్రత్యేక సందర్భంలో ఈ పర్యటన జరుగుతుండటం గమనార్హం.

NSD

**EARLY CABINET**:

పత్తి రంగంలో ఎదురవుతున్న అడ్డంకులు, క్షీణిస్తున్న వృద్ధి నాణ్యత పరమైన ఆందోళనలను పరిష్కరించడం కోసం 5 వేల 6 వందల 59 కోట్ల రూపాయల వ్యయంతో 'కపాస్ క్రాంతి' కి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. న్యూఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ, ఈ మిషన్ ప్రభుత్వ '5F' విజన్ కు అనుగుణంగా ఉంటుందని, పత్తి ఉత్పాదకతను పెంచడంపై దృష్టి సారిస్తుందని తెలిపారు. వ్యాధులు, చీడపీడలను తట్టుకునే అధిక దిగుబడినిచ్చే రకం (HYV) విత్తనాలను అభివృద్ధి చేయడం, అదే సమయంలో ఆధునిక పంట ఉత్పత్తి సాంకేతికతలను భారీ స్థాయిలో అమలు చేయడం ఈ మిషన్ లక్ష్యం. ఈ పథకం ద్వారా సుమారు 32 లక్షల మంది పత్తి రైతులకు ప్రయోజనం చేకూరుతుందని, 2030-31 నాటికి పత్తి ఉత్పత్తిని 498 లక్షల బేళ్లకు పెంచుతుందని అంచనా వేస్తున్నారు.

NSD

**PM - UAE's**

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (UAE) లోని ఫుజైరాపై జరిగిన దాడులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ దాడుల్లో ముగ్గురు భారతీయ పౌరులు గాయపడ్డారు. పౌరులను, మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవడం సరి కాదని మోదీ సోషల్ మీడియాలో పేర్కొన్నారు. భారత్ యూఏఈకి సంఘీభావంగా నిలుస్తుందని ఆయన ఉద్ఘాటించారు, అన్ని సమస్యలను చర్చలు, దౌత్యం ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్న తమ మద్దతును పునరుద్ఘాటించారు. ప్రాంతీయ శాంతి, స్థిరత్వం  ప్రపంచ ఇంధన భద్రత కోసం హార్ముజ్ జలసంధి ద్వారా సురక్షితమైన  నిరంతర నౌకాయానాన్ని నిర్ధారించడం చాలా కీలకమని మోదీ చెప్పారు.

NSD

**STEEL GROWTH**:

దేశ అభివృద్ధి ప్రస్థానంలో కీలక రంగమైన ఉక్కు రంగం, స్వయం సమృద్ధి దిశగా ప్రయాణాన్ని కొనసాగుతోంది. 2018లో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఉక్కు ఉత్పత్తిదారుగా అవతరించిన భారత్, అప్పటి నుండి ఆ స్థానాన్ని నిలబెట్టుకుంటూ వస్తోంది. ప్రపంచ ముడి ఉక్కు ఉత్పత్తిలో భారతదేశ వాటా 2014లోని 5.2 శాతం నుండి 2024 నాటికి 7.9 శాతానికి పెరిగిందని అధికారిక ప్రకటన తెలిపింది. ఇది ప్రపంచ స్థాయిలో భారత్ పోటీ తత్వంతో కూడుకున్న దేశంగా తన స్థానాన్ని పటిష్టం చేసుకున్న విషయాన్ని నిరూపిస్తోంది. ఫినిష్డ్ స్టీల్ (పూర్తిగా తయారైన ఉక్కు) వినియోగంలో కూడా దేశం రెండో స్థానంలో ఉందని వరల్డ్ స్టీల్ అసోసియేషన్ పేర్కొంది.

**PAK RELIGIOUS DISCRIMINATION:**

పాకిస్థాన్‌లోని 'ఇంటర్నేషనల్ రిలిజియస్ ఫ్రీడమ్' (IRF) రౌండ్‌టేబుల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంప్రదింపుల సమావేశంలో, ఆ దేశంలో కొనసాగుతున్న మత వివక్షపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమయ్యాయి. మత దూషణ చట్టాల

దుర్వినియోగం, బలవంతపు మత మార్పిడులు, బలవంతపు వివాహాలు, మైనారిటీ మహిళలు, పిల్లలను లక్ష్యంగా చేసుకోవడం వంటి అంశాలపై ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌లో మతపరమైన మైనారిటీల ప్రస్తుత స్థితిగతులను వారు సమీక్షించారు. క్రైస్తవులు, హిందువులు, సిక్కులు, ఇతర మతపరమైన మైనారిటీ వర్గాలకు పటిష్టమైన రక్షణ కల్పించాలని మత పెద్దలు, మానవ హక్కుల కార్యకర్తలు, పాత్రికేయులు, పౌర సమాజ ప్రతినిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాకిస్థాన్‌లోని మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలు, బాలికలపై విస్తృతంగా జరుగుతున్న కిడ్నాప్‌లు, వివాహాల ద్వారా చేస్తున్న బలవంతపు మత మార్పిడుల పట్ల అంతర్జాతీయ మత స్వేచ్ఛా నిపుణులు చేసిన హెచ్చరికలను కూడా ఈ సమావేశంలో పాల్గొన్న వారు ప్రస్తావించారు.

IPL:

ఐపీఎల్ క్రికెట్‌లో, ఈరోజు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు చెన్నై సూపర్ కింగ్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ ఈరోజు సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభమవుతుంది.

**ICC-T20 RANKIINGS:**

క్రికెట్ ప్రపంచంలో తమ ఆధిపత్యాన్ని చాటుకుంటూ, ఐసీసీ పురుషుల T20I ర్యాంకింగ్ లో భారత్ తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. గత మార్చిలో టీ20 ప్రపంచకప్ టైటిల్‌ను విజయవంతంగా కాపాడుకోవడమే కాకుండా, రికార్డు స్థాయిలో మూడోసారి విజేతగా నిలిచిన తొలి జట్టుగా భారత్ చరిత్ర సృష్టించింది.

NSD

Political activities have intensified for government formation in West Bengal, Tamil Nadu and Keralam after declaration of Assembly poll results.

Following the BJP's sweeping victory in the West Bengal Assembly elections, preparations are in full swing for the formation of the new government and the oath-taking ceremony in the state. The new cabinet members are likely to be sworn in on the 9th of this month, the birth anniversary of Gurudev Rabindranath Tagore. Prime Minister Narendra Modi and Union Home Minister Amit Shah are expected to attend the ceremony.

In Tamil Nadu actor-turned-politician C. Joseph Vijay's Tamilaga Vettri Kazhagam (TVK) has emerged as the single largest party in the state, winning 108 seats. Following the party's strong electoral debut, newly elected TVK legislators have formally elected Mr Vijay as their leader in legislative party meeting at the party headquarters in Panaiyur, near Chennai. Meanwhile, outgoing Chief Minister M.K. Stalin has submitted his resignation to the Governor, which has been accepted.

In Keralam, the Congress-led UDF is holding informal discussions on the formation of a government.

**SWATI** **DP-I** **05-05-2026**

**BJP-OBSERVERS**

The BJP has appointed senior party leader and Union Minister Amit Shah as Central Observer for the election of the Leader of the Legislative Party in West Bengal. Odisha Chief Minister Mohan Charan Majhi has been appointed as the Central Co-observer in the state. While Union Minister J P Nadda has been appointed as Central Observer for the election of the Leader of the Legislative Party in Assam. Haryana Chief Minister Nayab Singh Saini has been appointed as the Central Co-Observer in the state. These names were approved by the BJP Parliamentary Board for Central Observers.

<><><>**DIPENDRA/ANAND/1412**

Prime Minister Narendra Modi has strongly condemned the attacks on UAE's Fujairah that resulted in injuries to three Indian nationals. In a social media post, Mr Modi stated that targeting civilians and infrastructure is unacceptable. He asserted that India stands in firm solidarity with the UAE and reiterates its support for the peaceful resolution of all issues through dialogue and diplomacy. Mr Modi emphasized that ensuring safe and unimpeded navigation through the Strait of Hormuz is vital for enduring regional peace, stability and global energy security.

**TAPAN : HC EP-I 05.05.2026**

**WB-MAMTA**

West Bengal Chief Minister Mamata Banerjee has refused to step down from the post of Chief Minister and declared that she would not resign in the wake of the recent election results because she believed that the votes were looted by force and the entire voting process was rigged. Speaking to the reporters in Kolkata today, she expressed determination her party have not lost. Banerjee accused the Election Commission of bias, saying it has created a "dark chapter" in India's democratic history. BJP has severely criticised Mamata Bannerjees statement. BJP said whether she resigns or not as the term of the present assembly ends on 7th of this month, after that nobody will remain member of this house. BJP leader Bimal Shankar Nandi while speaking to Akashvani said that Mamata will not succeed in creating stalemate and making mockery of democracy. He stressed that there are provisions in our constitution to tackle such unwanted situation. On Mamata's allegation that BJP is taking control and capturing their party offices in various places Shri Nanda said it is a blatant lie.<><>

**KALYAN**

**LAHA, KOLKATA, MAIL, 1801 HRS**

**TAPAN : SAPNA EP-I 05.05.2026**

**VIETNAM-PREZ-VISIT**

The President of Vietnam, To Lam, today offered prayers at the world-famous Mahabodhi Temple in Bodh Gaya in Bihar. He paid homage to Lord Buddha by meditating under the sacred Bodhi Tree. Thereafter, President To Lam visited the Vietnamese Monastery, where he participated in various religious and cultural activities. His visit is being considered highly significant in terms of strengthening the religious and spiritual ties between India and Vietnam. Earlier, upon his arrival at Bodh Gaya Airport, he was welcomed by the Governor, Lieutenant General (Retd.) Syed Ata Hasnain, Chief Minister Samrat Choudhary, and Deputy Chief Minister Vijay Kumar Sinha.

**<><><>AJAY KUMAR/ ABHISHEK DAS/MAIL/1514 HRS**

**TAPAN EP-I 05.05.2026**

**EARLY CABINET**

The Cabinet has approved the Mission for Cotton Productivity, Kapas Kranti, with an outlay of 5 thousand 6 hundred 59 crore rupees to address bottlenecks, declining growth, and quality concerns in India’s cotton sector. Addressing a press briefing in New Delhi, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said the mission aligns with the Government’s 5F vision, Farm to Fibre to Factory to Fashion to Foreign, and focuses on enhancing cotton productivity. It aims to develop high-yielding variety (HYV) seeds that are resistant to diseases and pests, while promoting the large-scale adoption of modern crop production technologies. These efforts will be implemented through state governments, Krishi Vigyan Kendras, and State Agricultural Universities. The mission also seeks to ensure the supply of low-contaminant cotton to the industry and promote high-quality cotton exports. The scheme is expected to benefit around 32 lakh cotton farmers and boost cotton production to 498 lakh bales by 2030-31. It will also help reduce dependence on imported cotton and save foreign exchange.

**BYTE-ASHWINI VAISHNAW**

**<><>SAKLEN/1854 HRS**

**IPL**

In IPL Cricket, Delhi Capitals will face Chennai Super Kings at Arun Jaitly Stadium in Delhi today. The match will begin at 7:30 this evening.

**ICC-T20 RANKINGS**

India has retained its position at the top of the ICC Men's T20I rankings, showcasing their dominance in the cricketing world. India had created history by becoming the first team to successfully defend their T20 World Cup title and also win it for a record-extending third time in March. With this achievement, India continue to hold the top position in the rankings, with 275 rating points. England are second with 262 points, while Australia are close behind on 258. According to the International Cricket Council, the latest rankings evaluate matches played from May 2025 at full value, while those from the past two years carry a 50% weight.

**MANISH DEEP/PTI/1730 HRS**